RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 135 పేజీలు - 08 ఆదివారం 12 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**తొలి అక్షరం/హైదాబాద్,ఏప్రిల్ 11:** దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని మిగతా2లో...

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

**అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు**

**బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ**




**తొలి అక్షరం/కోల్‌కతా,ఏప్రిల్ 11:** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహి రంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదర ణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని మిగతా2లో...

## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన మిగతా2లో...



## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

**- మరోమారు హెచ్చరించిన ట్రంప్**

**తొలి అక్షరం/న్యూయార్క్,ఏప్రిల్ 11:** ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. మిగతా2లో...

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**



**తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్ 11:** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మిగతా2లో...

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

● అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి ● సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు ● మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



**తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్ 11:** మేడారం సమ్మక్క– సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నా రని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా మిగతా2లో...



## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

**కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 11:** యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్య హ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు మిగతా2లో...

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

● కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు ● అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్ ● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

● ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 11:** ఈ అరాచక పాలనను అంతమొంది ంచాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినై నా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

మిగతా2లో...

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)

నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టు కున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 11 :** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతో పాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు



కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగి స్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించక పోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకు న్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝునాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్యం రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతి రావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**తొలి అక్షరం/సిద్దిపేట,ఏప్రిల్ 11:** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.


# పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపిం చండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**• అధికారికంగా ప్రకటించిన బోర్డు**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 11:** తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తురటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

(మొదటి పేజీ తరువాయి)

తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# ముగియని విద్యుత్ సమ్మె

● నాలుగో రోజుకు చేరిన నిరసనలు ● తక్షణమే సమస్యలు పరిష్కరించాలి ● టీవీఈఏ జేఏసీ నేతల డిమాండ్




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్11: విద్యుత్ సంస్థలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీవీఈఏ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. తొర్రూర్ డీఈ కార్యాలయం ఎదుట ఆర్టిజన్లు, అన్‌మ్యాన్డ్,ఎస్పీఎం,స్పాట్ బిల్లర్లు,పీస్ రేట్ వర్కర్లు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కో-చైర్మన్ పండు నాగరాజు, కో-కన్వీనర్ మంకాళి రమేష్ మాట్లాడుతూ..కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నడుం బిగించామని పిలుపునిచ్చారు.ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. **ప్రధాన డిమాండ్లు ఇవే: ఉద్యోగ కన్వర్షన్:** విద్యార్హతల ఆధారంగా ఉద్యోగులకు తక్షణమే కన్వర్షన్ కల్పించాలి. **సర్వీస్ రూల్స్:** ఆర్టిజన్లకు ఏపీఎస్సీబీ సర్వీస్ నిబంధనలను వర్తింపజేయాలి. **విలీనం:** టీజీ ఎన్పీడీసీఎల్,టీజీ ఎస్పీడీసీఎల్ లలో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేయాలి. **గుర్తింపు:** డిసెంబర్ 4, 2016 కంటే ముందు నుంచి పని చేస్తూ ఇప్పటికీ ఔట్ సోర్సింగ్/కాంట్రాక్ట్ కార్మికులుగా ఉన్నవారిని ఆర్టిజన్లుగా పరిగణించాలి. **వేతన సవరణ:** పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం చెల్లించడంతో పాటు, 2026 పీఆర్సీ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వని డిమాండ్ చేశారు.బంధారపు శ్రీను,సునీల్, పుల్లయ్య, ఖాజాబీ,ఎర్రం కుమార్,వెంకన్న,జ్యోతి,సురేష్,శ్రీధర్ బాబు,రవీందర్,రాజు,రాఘవయ్య, యాకన్నా, శుభాష్, వేణు,రామకృష్ణ తదితర ఆర్టిజన్,అన్‌మ్యాన్డ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డికి చల్లా నర్సింహారెడ్డి శుభాకాంక్షలు



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్11:రాజ్యసభ సభ్యునిగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియూఎఫ్ఐడీసీ) చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో ప్రజా సేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చల్లా నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సుధీర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

● విగ్రహానికి నివాళులర్పించిన మోతే శ్రీలత శోభన్ రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్11: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పిలుపునిచ్చారు.లాలాపేట్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆమె టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మహిళా విద్యకు పునాదులు వేసిన ఘనత పూలేకే దక్కుతుందని కొనియాడారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అని అన్నారు.అణగారిన వర్గాల కోసం ఆయన పడ్డ తపనను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు.సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపి, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుల వివక్షపై పోరాడిన ధీశాలి పూలే

- చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్11: సమాజంలోని కుల వివక్షను ఎదిరించి అణగారిన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని చిల్కానగర్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కొనియాడారు.శనివారం పూలే జయంతిని పురస్కరించుకొని డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ సైతం పూలేను తన గురువుగా ప్రకటించారంటే ఆయన గొప్పతనం అర్థమవుతుందన్నారు.సామాజిక ప్రజాస్వామ్యం సాధించడమే దేశానికి ముఖ్యమని చాటిచెప్పిన క్రాంతి జ్యోతి పూలే అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బింగి శ్రీనివాస్,బాలకృష్ణ గౌడ్,బీరప్ప గడ్డ, బాలు,రాధాకృష్ణ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెదగాని సోమయ్య




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 11: ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తొర్రూరు బస్టాండ్ ఆవరణలో డిపో ఎస్టిఐ జి రజిత రెడ్డితో కలిసి జ్యోతిరావు పూలే ఫోటో ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలలపై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని, అలాంటి మహానీయుడి ఆశ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చదువు నేర్పిస్తే సమాజం బాగుంటుందని భావించి తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించారన్నారు.ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎస్. మల్లికార్జున్,బస్టాండ్ కంట్రోల్ ఎం.సురేష్ బాబు,బీసీ వెల్ఫేర్ డిపో అధ్యక్షులు జి.శ్రీలత, డిపో కార్యదర్శి ఎస్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.యాకన్న, పి.సుధీర్, కొండ బత్తుల శ్రీను, ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్. సప్న, జె.మాధవి, ఎస్.రాజేశ్వరి, కె.రాధిక,పి. కొమురవెల్లి,చీఫ్ అడ్వైజర్లు ఎం.శంకర్, ఎంకే రావు, దీకొండ వెంకటయ్య, జి.రమేష్, టి.రవీందర్, జి.యాకన్న, గ్యారేజ్ సెక్రెటరీ గట్టు భాస్కర్, మీడియా ఇంచార్జ్ మారపెల్లి గోపి,అడిషనల్ సెక్రటరీ ధనంజయ, వరంగల్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వనిజ, చీఫ్ హార్వేర్ ఎస్ నాగేశ్వరరావు, టి.రవీందర్, వడ్లకొండ వెంకటేశ్వర్లు, వై. రామ్మూర్తి, పి.రవీందర్ పాల్గొన్నారు.

# గుండెపుడిలో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

సిపిఐ (మం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



తోలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 11: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో , మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు, సిపిఐ (ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సిపిఎం గ్రామ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మధు పాల్గొని మాట్లాడుతూ, మహారాష్ట్రలోని 1827 ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించాలని, భారతదేశపు అగ్రశ్రేణి సంఘసంస్కర్తల్లో ఆయన ఒకరన్నారు తరతరాలకు మార్గదర్శగా నిలిచిన క్రాంతి ధార, నైతిక స్వార్థం లేని నిరంతర సత్యాన్వేషణ సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావం కలబోసిన ఉదాంత జీవితం అయినది, భారతదేశంలో ఎన్నో సంస్థలు నెలకొల్పి ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి చిరస్మరణీయులయ్యారు ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు దేశ జనుల్లో నింపిన ఆత్మవిశ్వాసం మాన నాగరికత పరిణామ క్రమంలో ఆయన చేసిన అసమానమైన సేవలు నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తిదాయకం, అని అన్నారు, ఆయనకి విద్యార్థి దశ నుండే జిజ్ఞాస ఉండేది తన వయసు పిల్లలనూ మించిన స్థాయికి పుస్తకాలు చదివేవారు మనం ఎంత ప్రశ్నిస్తే అంత జ్ఞానాన్ని పొందుతాం అని వివరించేవారు విద్యను జ్ఞాన సమపార్ధనను జీవిత లక్ష్యాలుగా మలుచుకున్నారు జ్యోతిరావు పూలే, జ్ఞానం అనేది కొందరికి గుత్తాధిపత్యం కాదని అది అందరికీ అందాలని వివరించారు, అక్షర జ్ఞానం అందని దాక్షగా ఉన్న కాలంలోనే బాలికల కోసం విద్య అవకాశాలు లేని అణగారిన వర్గాల కోసం పాఠశాలలు తెరిచి విద్యా విప్లవానికి నాంది పలికాడు, ఈ దేశంలో మొదటిగా పాఠశాలలు తెరవాలంటే అవి మహిళల కోసమే తెరవాలని వివరించారు, సమానత్వాన్ని సాధించే శక్తివంతమైన సాధనంగా తరగతి గది ఉంటుందని వివరించారు, విద్య పట్ల ఆయన దార్శనికత స్ఫూర్తిదాయకథ దేశ యువతలో సామాజిక దృక్పథాన్ని కొత్త పరిశోధనలకు ఆవిష్కరణలకు ఆసక్తిని పెంపొందించింది, ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలను సమ్మతిని రాబట్టడం కోసమే చాతుర్ వర్ణ వ్యవస్థను సృష్టించాయి, దోపిడీ చేసే వారికి పై స్థానాలు కేటాయించి, సంపద సృష్టించే వారికి శూద్రులు, అతిశూద్రులు అని తగిలించారు, ఆధిపత్య దురాగతాలను తొలగించడానికి శ్రామిక వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి, మహాత్మ జ్యోతిరావు పూలే 1873 లో లిలిసత్య శోదక్ సమాజ్ లిలి సంస్థల స్థాపించాడు, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడి నుండి విముక్తి చేయడంతో పాటు, రైతులను కూలీలను పేదలను సంఘటిత పరిచేందుకు జ్యోతిరావు పూలే విశేషంగా కృషి చేశారని వివరించారు, ఇప్పటికైనా దేశంలో,రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులు, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను పునికపరుచుకొని, విద్య ఉద్యోగాల్లో ముందుండి, అక్రమ మారకద్రవ్యాలను నిరోధించి, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, మధుసూదన్ విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం(మం) మండల కమిటీ సభ్యుడు కందాల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ పెద్దపల్లి శీను, బోడపట్ల నరేష్, అజ్మీర నరేష్ ఏనుగుతల నాగరాజు, సూత్రపు దుర్గాప్రసాద్, బింగి సంతోష్, రమేష్ ఓరా, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఉద్యోగులను ముందస్తు అదుపులోకి తీసుకున్న పోలీసులు




● పాల్వంచ కేటీపీఎస్ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకట్ట



తొలి అక్షరం/ఏన్కూర్ ఏప్రిల్ 11: ఏన్కూర్ మండలంలో విద్యుత్ ఉద్యోగుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. గత కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు, పాల్వంచలోని కేటీపీఎస్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమయ్యారు.ఈ నేపథ్యంలో ధర్నాకు వెళ్లకుండా నిరోధించేందుకు ఏన్కూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ తనిఖీల సమయంలో ముగ్గురు విద్యుత్ ఉద్యోగులను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు.విద్యుత్ ఉద్యోగులు తమ డిమాండ్లలో భాగంగా విద్యార్హత ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని, అలాగే అన్ని అర్హతలు ఉన్న కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొని పరిస్థితిని అదుపులో ఉంచారు.


# ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 11:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు, ఎం పి ఓ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్ యూనియన్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న యూనియన్ కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే చేసిన సంఘసంస్కర్ క్రాంతి ధార, నైతిక స్వార్థం లేని నిరంత చేసిన అసమానమైన సేవలు నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తిదాయకం, అని అన్నారు, ఆయనకి విద్యార్థి దశ నుండే జిజ్ఞాస ఉండేది తన వయసు పిల్లలనూ మించిన స్థాయికి పుస్తకాలు చదివేవారు మనం ఎంత ప్రశ్నిస్తే అంత జ్ఞానాన్ని పొందుతాం అని వివరించేవారు విద్యను జ్ఞాన సమపార్ధనను జీవిత లక్ష్యాలుగా మలుచుకున్నారు జ్యోతిరావు పూలే, జ్ఞానం అనేది కొందరికి గుత్తాధిపత్యం కాదని అది అందరికీ అందాలని వివరించారు, అక్షర జ్ఞానం అందని దాక్షగా ఉన్న కాలంలోనే బాలికల కోసం విద్య అవకాశాలు లేని అణగారిన వర్గాల కోసం పాఠశాలలు తెరిచి విద్యా విప్లవానికి నాంది పలికాడు, ఈ దేశంలో మొదటిగా పాఠశాలలు తెరవాలంటే అవి మహిళల కోసమే తెరవాలని వివరించారు, సమానత్వాన్ని సాధించే శక్తివంతమైన సాధనంగా తరగతి గది ఉంటుందని వివరించారు, విద్య పట్ల ఆయన దార్శనికత స్ఫూర్తిదాయకథ దేశ యువతలో సామాజిక దృక్పథాన్ని కొత్త పరిశోధనలకు ఆవిష్కరణలకు ఆసక్తిని పెంపొందించింది, ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలను సమ్మతిని రాబట్టడం కోసమే చాతుర్ వర్ణ వ్యవస్థను సృష్టించాయి, దోపిడీ చేసే వారికి పై స్థానాలు కేటాయించి, సంపద సృష్టించే వారికి శూద్రులు, అతిశూద్రులు అని తగిలించారు, ఆధిపత్య దురాగతాలను తొలగించడానికి శ్రామిక వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి, మహాత్మ జ్యోతిరావు పూలే 1873 లో లిలిసత్య శోదక్ సమాజ్ లిలి సంస్థల స్థాపించాడు, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడి నుండి విముక్తి చేయడంతో పాటు, రైతులను కూలీలను పేదలను సంఘటిత పరిచేందుకు జ్యోతిరావు పూలే విశేషంగా కృషి చేశారని వివరించారు, ఇప్పటికైనా దేశంలో,రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులు, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను పునికపరుచుకొని, విద్య ఉద్యోగాల్లో ముందుండి, అక్రమ మారకద్రవ్యాలను నిరోధించి, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సోమ్లా నాయక్ ధర్మయ్య మరియు కార్ యూనియన్ సభ్యులు గుండగాని వెంకన్న గుగులోత్ రవి రాము ప్రవీణ్ కుమార్ సోమన్న వెంకన్న ఉష నాగేష్ దల్ సింగ్ పాల్గొన్నారు

# సమానత్వం కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావు పూలే

**● నాతి పరశురాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాతి పరశు రాములు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున హైదరాబాద్ మహానగరంలోని ఫిల్మ్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు పురస్కరించుకోని ఆ మహనీయుడుని స్మరించుకుంటూ ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి పరుశురాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ సమానత్వం కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు విద్యనే ఆయుధంగా మార్చి సామాజిక మార్పుకు నాంది పలికిన మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమ నాయకులు కందుకూరి నాగరాజు,గొల్ల అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు..!

# నెల్లికుదురు 'పెద్ద' చెరువులో మట్టి మాఫియా మాయాజాలం!

**కళ్లముందే సంపద కొల్లగొడుతున్నా.. నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం**

**రాత్రి పగలు తేడా లేకుండా జెసిపిల వికృత తవ్వకాలు.. టిప్పర్ల మోత!**

**రామన్నగూడెం రహస్య మార్గంలో మెలోడి మీదుగా తొర్రూర్ వైపు పరారీ**

**రైతుల పొలాలకు దక్కని మట్టి..**

**ఇటుక బట్టీల పాలవుతున్న రేగడి**

**అనుమతులు ఎవరిచ్చారు?**

**'మామూళ్ల' మత్తులో అధికారులు!**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 11:**నాడు రైతుల పాలిట అపర గంగమ్మలా విరాజిల్లిన నెల్లికుదురు-రామన్నగూడెం 'పెద్ద చెరువు' నేడు అక్రమార్కుల పాలిట అక్షయపాత్రలా మారింది. చెరువు పునరుద్ధరణ ముసుగులో జరుగుతున్న ఈ నిలువు దోపిడీని చూసి రైతులు ఉడికిపోతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా యంత్రాల మోతతో చెరువు గర్భం దడదడలాడుతోంది. కళ్లముందే ప్రభుత్వ సంపదను తరలిస్తున్నా, అడ్డుకోవాల్సిన అధికార గణం 'మామూళ్ల' మత్తులో ఉండిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**రామన్నగూడెం నుంచి రహస్య దారిలో..** ఈ దోపిడీ పర్వం ఎంతో పకడ్బందీగా సాగుతోంది. ప్రధాన రహదారులపై వెళ్తే పట్టుబడతామన్న భయంతో, అక్రమార్కులు ఒక రహస్య మార్గాన్ని ఎంచుకున్నారు. రామన్నగూడెం చెరువు పక్కనే ఉన్న రోడ్డు గుండా, ఎవరికీ అనుమానం రాకుండా మెలోడి మీదుగా తొర్రూర్ ఇటుక బట్టీలకు మట్టిని చేరవేస్తున్నారు. పదుల సంఖ్యలో టిప్పర్లు ఈ మార్గంలో నిరంతరం తిరుగుతూనే ఉన్నాయి. నిద్రపోవాల్సిన రాత్రి వేళల్లో కూడా జెసిపిలు మట్టిని తవ్వుతూ, టిప్పర్లలో లోడ్ చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. అసలు ఈ తవ్వకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారు? రాత్రి పూట యంత్రాలు తిరుగుతుంటే అధికారులు ఎందుకు నిద్ర నటిస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు.**రైతులకు 'మట్టి' దక్కదా?**నిజానికి చెరువులో పూడిక తీస్తే, ఆ సారవంతమైన రేగడి మట్టిని స్థానిక రైతులకు కేటాయించాలి. పొలాల్లో మట్టి తోలుకుంటే పంటలు బాగా పండుతాయని రైతులు ఆశపడ్డారు. కానీ ఇక్కడ సీన్ రివర్స్ అయింది. సొంత ఊరి రైతులకు మట్టి కావాలంటే నిబంధనలు చెప్పే కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు.. అదే మట్టిని ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్న మాఫియాను మాత్రం చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన మట్టిని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటుంటే, నోరు మెదపాల్సిన ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండటం వెనుక పెద్ద 'వాటాలే' ఉన్నాయన్న చర్చ ఊరంతా జరుగుతోంది.**శిథిలమవుతున్న ఆయకట్టు.. ఎవరికి జవాబుదారీ?**వేల ఎకరాలకు సాగునీరు అందించే రామన్నగూడెం చెరువును ఇలా అడ్డగోలుగా తవ్వడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటుంది. అడుగుల కొద్దీ లోతుకు తవ్వడం వల్ల రేపు వర్షాలు పడితే గట్లు తెగిపోయే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకుని, రామన్నగూడెం నుంచి మెలోడికి వెళ్లే దారిలో జరుగుతున్న ఈ అక్రమ రవాణాను అడ్డుకోవాలని రైతాంగం కోరుతోంది. ఆ జెసిపిలు, టిప్పర్లను సీజ్ చేసి, ఈ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో తమ గ్రామ సంపదను కాపాడుకోవడానికి రైతులంతా ఏకమై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థుల లాస్ట్ వర్కింగ్ డే

**● ఆనందంతో ముగిసిన పదవ తరగతి విద్యార్థుల చివరి రోజు..**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రామన్నపేట నందు పదవ తరగతి విద్యార్థులు తమ జీవితంలో చివరి వర్కింగ్ డేకు హాజరై సోమవారం రోజు పదవ తరగతి సోషల్ ఎగ్జామ్ కి ప్రిపరేషన్ కావడం జరిగింది. గత మూడు సంవత్సరాల ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ జీవితంలో చివరి వర్కింగ్ డే ను ఆనందంగా జరిపినారు. జీవితంలో తమ మొట్టమొదటి బోర్డ్ ఎగ్జామ్స్ రాస్తున్న అనుభవాలను వారు గుర్తుకు చేసుకుంటూ వారి యొక్క టీచర్ల జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఒకరికి ఒకరు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్ స్వరూప రాణి మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితానికి తొలిమెట్టు అని విద్యార్థులు వారి తల్లిదండ్రుల పేరును వారి ఉపాధ్యాయుల పేరును గుర్తించుకొని తమ భవిష్యత్తు చాలా ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపినారు.

# శ్రీ శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పదవ డివిజన్ లో హన్మకొండ నయీమ్ నగర్ మూడు చింతల దగ్గర గల శ్రీ శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో హనుమకొండ ఉజిలి బేస్ ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. శ్రీ శరణ్య హాస్పిటల్ లోని డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ బి వి రెడ్డి ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.డివిజన్లోని ప్రజలు పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపుకు తరలివచ్చి హెల్త్ చెకప్ చేయించుకొని మందులు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటుచేసిన వరంగల్ ఉమ్మడి జిల్లా బి ఆర్ ఎస్ మైనారిటీ అధ్యక్షుడు నయుముద్దీన్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటేనే ఆ నియోజకవర్గం,నియోజకవర్ ప్రజలందరూ బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్రం బాగుంటుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి బస్తీ దావకానలు అందుబాటులో ఉంటాయని చెప్పినప్పటికీ వాటిలో సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శరణ్య ఆస్పటల్ ఆధ్వర్యంలో మేము హెల్త్ క్యాంపు ఈరోజు పురుషులకు నిర్వహించడం జరిగింది. రేపు మహిళలకు కూడా ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని అలాగే చరణ్య హాస్పిటల్ లో ఓ పి తో పాటుగా ఎక్రే ఫ్రీగా ఒక సంవత్సరం కాలం పాటు ఉచితంగా చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జుబేర్ బుక్ స్టాల్ అధినేత జుబేర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని డివిజన్ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాయుముద్దీన్ జుబేర్ తౌసిఫ్ ఫెరోజ్ ఉమెర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో అన్యువల్ డే సెలబ్రేషన్స్

**అకాడమిక్ విద్యతోపాటు ఉపాధి కల్పించే కోర్సులలో శిక్షణ**








**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ లోని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగానిర్వహించారు. అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఈ వేడుకలలో విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు బోయినపల్లి లక్ష్మీ కాంతారావు దేగల ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ...అకాడమిక్ విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు.కళాశాల స్థాపించినప్పటినుండి ప్రతి సంవత్సరం చివరి సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ తో పాటు ఫేర్వెల్ పార్టీ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గీతాంజలి మహిళా కళాశాలలో కేవలం అకాడమిక్స్ మాత్రమే కాకుండా మెహంది రంగోలి వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ పిల్లల్లోని ఆసక్తికి అనుగుణంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు ఈ సంవత్సరం నుండి బ్యాంక్ తదితర పరీక్షలకు ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వడానికి హైదరాబాద్ కు చెందిన కోచింగ్ సెంటర్ తో సంప్రదించడం జరిగిందని వచ్చే సంవత్సరం నుండి వాళ్ళ ఆధ్వర్యంలో కోచింగ్ ప్రారంభిస్తామని తెలిపారు.అంతేకాకుండా కళాశాలలో ప్రతి శని ఆదివారాలలో బ్యాంక్ కోచింగ్ మరియు జనరల్ స్టడీస్ కి సంబంధించిన కోచింగ్ లు నిర్వహిస్తున్నామన్నారు ఇది ట్రైసిటీస్ లోనే అరుదైన అవకాశం అని పేర్కొంటూ ఏ కాలేజీలో లేని అవకాశాన్ని గీతాంజలి మహిళా కళాశాల కల్పిస్తుందని తెలిపారు.గ్లోబలైజేషన్ సందర్భంగా చాలా మార్పులు వస్తున్న క్రమంలో కేవలం అకాడమిక్స్ మాత్రమే చదివితే ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేవని ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా టాస్క్ స్కిల్ అకాడమీ నాంది ఫౌండేషన్ నుంచి మహీంద్రా ఫైర్ తో ఎం ఓ యు చేసుకున్నామని దానిలో భాగంగా ఎవరైతే సాఫ్ట్వేర్ జాబులకి ఆసక్తి చూపిస్తారో వాళ్లకి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు.అంతేకాకుండా వివిధ రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతూ గవర్నమెంట్ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించే దిశగా కేవలం స్టేట్ గవర్నమెంట్ లో జాబ్ క్యాలెండర్ లేనందున సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ క్యాలెండర్ మీద ఫోకస్ చేస్తున్నామని ఆ దిశగా విద్యార్థులను ఉద్యోగాలు పొందే విధంగా తయారు చేస్తున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం 99 రకాల పరీక్షలు రాసే విధంగా అవకాశం కల్పిస్తూ ఆర్ఆర్బి ఎస్ఎస్సి ఎల్ఐసి వంటి కోచింగ్లలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల అనేది డిగ్రీ కోర్సులతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా కోచింగ్ ఇస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**● సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** వరి కోతలను ప్రారంభించి 15 రోజులు అవుతోందని ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని 45 రోజుల వరకు కొనుగోలు కేంద్రం నడుస్తుంది కాబట్టి, వర్షాకాలం ప్రారంభం కాక ముందుకే మార్కెట్ కి వచ్చిన వడ్లన్నీ కొనుగోలు చేసే విధంగా ఇప్పుడే ప్రారంభించి రైతుల నుండి ఒడ్లు కొనుగోలు చేయాలని, భార్దాన్ సంచులు మార్కెట్లకు సరిపడా పంపించాలని, తరుగుడు పేరుతో రైస్ మిల్లు వారు రైతులకు ఇబ్బంది కలిగించవద్దని, గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సరిగా చెక్ చేసుకుని కొనుగోలు చేయాలని వారు అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, ఎర్ర రమేష్ గౌడ్ ,రచ్చ యాదగిరి, గంగాపురం యాదయ్య , ఊట్కూరు భగవంత, వీరమల్ల వెంకటయ్య , ఊట్కూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాధన సమితి ఆధ్వర్యంలో శోభనాద్రిపురం సర్పంచ్ కంచి మధుసూదన్‌కు సన్మానం....

● నియోజకవర్గం ఏర్పడడం అందరికీ అవసరం, అందరం కలిసి సాధించుకుందాం.. ● నియోజవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర, రమేష్ గౌడ్..



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శోభనాధపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు శాలువాతో సన్మానం చేసి, అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ , ప్రజా ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు, యువకులు, విద్యావేత్తలు అందరం కలిసి నియోజకవర్గం సాధించుకోవాలనే ఆలోచనతో ముందుగా సర్పంచ్లకు సన్మానం చేస్తూ వారి సహాయ సహకారాలు ఉండాలని శోభనాద్రిపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ కు, మాజీ డి .ఈ బొడ్డు సురేందర్ కు, సన్మానం చేయడం జరిగింది. నియోజకవర్గం ఏర్పడడం నియోజకవర్గ అభివృద్ధి అందరికీ అవసరమని , ప్రతి ఒక్కరూ నియోజకవర్గ సాధనకు కృషి చేయాలని, అందరం కలిసి, డీలిమిటేషన్ కమిటీని, కేంద్ర మంత్రులను ,రాష్ట్ర ఎంపీ ,మంత్రులను కలిసి అదేవిధంగా మన మండలం లోని అన్ని వర్గాల వారం కలిసికట్టుగా ఉండి , ఉద్యమించి, మన మండల అభివృద్ధికి ,నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేయాలని వారు విన్నవించారు... సన్మానం చేసిన వారిలో సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శి ఎండి ఫజల్, సాధన సమితి సలహాదారులు గంగాపురం యాదయ్య, ఉపాధ్యక్షులు కూనూరు కృష్ణ, బొడ్డు శంకరయ్య రచ్చ యాదగిరి, ఎండి ఇమామ్ సాహెబ్, గంగాపురం వెంకటయ్య దండుగుల రాములు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ నాగటి ఉపేందర్, గౌరవ సలహాదారులు నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ:భారతదేశంలో అణగారిన వర్గాలకు అక్షర జ్ఞానాన్ని అందించి, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే నేటితో పూలే గారి 199 ఏళ్లు పూర్తి చేసుకుని 200వ జయంతి ఉత్సవాల్లోకి అడుగుపెడుతున్న తరుణంలో, ఆయన ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని. కుల వివక్ష లేని సమాజం కోసం, మహిళా విద్య కోసం ఆయన చేసిన కృషీ అజరామమని పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, సామాజిక న్యాయం కోసం పోరాడమే వారికి మనమిచ్చే నివాళులు అని అన్నారుఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర నరేష్ కమిటీ సభ్యులు గాదె నరేందర్,నోముల చిరంజీవి,నాగటి యాదయ్య, గన్నబోయిన విజయభాస్కర్, యాదాసు యాదయ్య,బాదే అశోక్,నకిరేకంటి నరేష్ ,నరసింహ, కర్నే వినయ్, నోముల కృష్ణ పాల్గొన్నారు

## చిన్నారి అడుగులకు ఘనమైన ఆరంభం... భవిష్యత్తు బాటలో తొలి విజయోత్సవం

● ప్రాథమిక విద్యతోనే శిఖరాలకు చేరవచ్చని అర్చన రెడ్డి సందేశం

● ఇనుగుర్తి విజ్ఞాన్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆకట్టింపు



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 11:** విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసేది ప్రాథమిక విద్యేనని, చిన్ననాటి నుంచే సరైన దిశలో ముందడుగు వేస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఇనుగుర్తి విజ్ఞాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కిండర్ గార్డెన్ పూర్తి చేసుకుని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అంకితభావంతో విద్యను అభ్యసిస్తేనే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ ఇంగ్లీషులో స్వీయ పరిచయాలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి ధైర్యం, ఆత్మవిశ్వాసం తల్లిదండ్రులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం విద్యార్థుల అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన 'గిజుబాయ్ ఎడ్యుకేషన్' రిసోర్స్ పర్సన్ జన్ను సుప్రియను పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్, తోట అనిత, బోళ్ళ సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిరి రమ్యతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన గర్దాసు విక్రం సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్‌లిఅనారోగ్యం తో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ శివగల్ల జ్ఞానేశ్వర్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆకుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చి తమ ప్రగాఢ సానుభూతి ని తెలియచేసి 10000/- (పదివేల రూపాయలు ) తక్షణ ఆర్థిక సహాయం అందించినరు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, వరికుప్పల స్వామిమందడి విద్యాసాగర్ రెడ్డి,ఈర్లపల్లి మల్లయ్య,కాటపల్లి యాదయ్య,మంటి లింగస్వామి , రవ్వ నర్సింహా, సింగణబోయిన జంగయ్య,మంటి రమేష్,నిమ్మగడ్డ పద్మారావ్, కంబాలపల్లి శ్రీశైలం,నల్ల రామస్వామి రాధారపు మల్లేశం ,గర్దాస్ వెంకటేష్,గోళ్లేపల్లి యాదయ్య,ఈర్లపల్లి రమేష్,చిన్నపాక సురేష్,జిట్టబోయిన వెంకటేష్, బోనగిరి సంజీవ, కొమ్మగోని సంజీవ,సింగణబోయిన మల్లేష్,కాటపల్లి మహేష్,నల్ల భాస్కర్,బొల్ల నర్సింహా, బొల్ల మచ్చి,నీరుడు వెంకటేష్, గునిగంటి రామలింగం, మంటి బిక్షపతి,కొంగరి నర్సింహా,మాధం నగేష్,నీరుడు నరేష్, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి,మండల కృష్ణ,మంటి మహేష్,తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అజ్మీర మంగ్యా నాయక్ తండా సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్

● లంబాడా ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు (లైవ్ ) మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్.



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య నాయక్ తండ కు చెందిన రాంబాబు- భవానీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ,బి ఆర్ఎస్ నాయకులు బంగి వార్డ్ మెంబర్,వసంత,వెంకన్న,శ్రీను, అజ్మీర మంగ్యా నాయక్ తండ సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్,యూత్ సభ్యులు శివ, విజేందర్,ప్రవీణ్ కుమార్, ఎం కిషన్ సూర్య వీరన్న పరమేశ్వర్ తల్లిదండ్రులు బుజ్జి గణ ల మొదటి అబ్బాయి వివాహ రిసెప్షన్ కి హాజరు కావడం జరిగింది.

## పెండ్యాల నరసయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లో మేరు కుల బంధువైన కీర్తిశేషులు పెండ్యాల నరసయ్య మరణించారు. సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే వరంగల్ మేరు సంఘం జిల్లా అధ్యక్షులు మరియు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ వచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమానికి నెక్కొండ మండల మేజర్ పట్టణ మేర సంఘం అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ , వరంగల్ జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షుడు పెండ్యాల శ్రీధర్, పర్వతగిరి మండల అధ్యక్షులు పెండ్యాల యాదగిరి , ప్రధాన కార్యదర్శి పెండ్యాల లక్ష్మీనారాయణ , శ్రీనివాసు ,నవీను, నోముల రాజశేఖర్ తదితరులు వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రగడ సానుభూతి ప్రకటించడం జరిగింది.

## వరంగల్ లో డబ్ల్యూడిటిఏ 2026 ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ టోర్నమెంట్

● ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యు డి టి ఏ) ఆధ్వర్యంలో ఆఫీసర్స్ క్లబ్లో ప్రతిష్టాత్మకంగా డబ్ల్యు డిటిఏ2026 ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత జీవనశైలిలో శారీరక వ్యాయామం ఎంతో అవసరమని,క్రీడలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు ప్రభుత్వ తరఫున పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు క్రీడలను తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 90 జట్లు పాల్గొనడం టెన్నిస్ క్రీడపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రాంతీయ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదికగా నిలుస్తుందని, మన ప్రాంతంలో క్రీడా సంస్కృతిని మరింతగా పెంపొందించడంలో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డి టి ఎ అధ్యక్షులు గంద్ర సత్యనారాయణ రెడ్డి,రవీందర్ రెడ్డి,మురుగన్, కన్నా రెడ్డి, టీ. బాబు రెడ్డి, కమల్, డా. జయసింహ రెడ్డి,రవీంద్రనాథ్,ప్రభాకర్ రావు, వి.ఎస్. రెడ్డి,జి. రవీందర్, దుర్గా ప్రసాద్,శరత్,డా. ప్రవీణ్ (డెంటల్),తెలుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సాధనకై అందరూ కలిసి రావాలి

● జెట్టి శివప్రసాద్ యాదవ్ సాధన సమితి ప్రచార కార్యదర్శి




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని ఒక నియోజకవర్గం గా ఉన్న రామన్నపేట ను నియోజకవర్గం తొలిగించారు అప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ ఉన్న ప్రజలు అనేక పరిపాలనా, అభివృద్ధి సమస్యలను ఎదుర్కొంటున్నారు. మా ప్రధాన సమస్యలు:ప్రస్తుత నియోజకవర్గ కేంద్రాలు దూరంగా ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులుఅభివృద్ధి అసమానంగా జరగడంప్రజలకు సరైన ప్రతినిధిత్వం లేకపోవడంగ్రామీణ ప్రాంతాల అవసరాలు పట్టించుకోబడకపోవడంమా డిమాండ్: రామన్నపేట ప్రాంతానికి ప్రత్యేక శాసనసభ నియోజకవర్గాన్ని పునరుద్ధరించి, ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించాలని కోరుతున్నాము రామన్నపేట నియోజకవర్గం సాధనకు ప్రతి ఒక్కరు సైనికునిగా, యువత, విద్యార్థులు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమం లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము అని పత్రికా ప్రకటనలు తెలిపినారు

## కార్యకర్తలకు అండగా ఉంటా...

- పూస. బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 11:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన శివగల. జ్ఞానేశ్వర్‌మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినలి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూస బాలానరసింహ జిల్లా నాయకులు పూస బాలకిషన్‌లి , వార్డు మెంబర్లు,ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## పాలం చెరువు వద్ద ఉపాధి హామీ పనులు ప్రారంభించిన లౌడియా వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్య భాజా మిట్టు నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లావుడ్య వాగ్య నాయక్ తండ గ్రామంలో పాలం చెరువు వద్ద ఉపాధి హామీ పనులు మైసమ్మ తల్లి నీ మొక్కి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భూక్య బాజు మీట్టు నాయక్,ఉప సర్పంచ్ బోడ భీమనాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# మన తెలంగాణ - మన ఇంటి పార్టీ: కవితక్క నేతృత్వంలో సరికొత్త రాజకీయ చారిత్రక ఘట్టం!

**మునిరాబాద్ మహాసభ విజయవంతం కోసమే మానుకోటలో జాగృతి భారీ సన్నాహక సమావేశం**

**గంధసిరి వేణు నేతృత్వంలో మానుకోటలో వ్యూహరచన సమావేశం**

**డా. నలమాస శ్రీకాంత్ గౌడ్, మారిపెల్లి మాధవి ముఖ్య అతిథులుగా హాజరు**

**మునిరాబాద్ మహాసభకు గోడపత్రాల ఘన ఆవిష్కరణ**

**కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై భారీ అంచనాలు**

**జిల్లా ప్రజలను పెద్ద ఎత్తున తరలించేందుకు పిలుపు**



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 11:** తెలంగాణ జాగృతి మానుకోట జిల్లా ఆధ్వర్యంలో, మానుకోట పట్టణంలో నిర్వహించిన భారీ సన్నాహక సమావేశం ద్వారా ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరగనున్న కల్వకుంట్ల కవిత ఆవిష్కరించబోయే నూతన రాజకీయ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి వ్యూహరచన చేపట్టారు.జిల్లా సీనియర్ నాయకుడు గంధసిరి వేణు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. నలమాస శ్రీకాంత్ గౌడ్, మహిళ రాష్ట్ర అధ్యక్షులు మారిపెల్లి మాధవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన గోడపత్రాలను వారి చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డా. నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ"మానుకోటలో ప్రారంభమైన ఈ సన్నాహక సమావేశం కేవలం ఒక కార్యక్రమం కాదుడ తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే దిశగా వేసిన తొలి అడుగు. కల్వకుంట్ల కవిత గారు ఆవిష్కరించబోయే ఈ కొత్త రాజకీయ పార్టీ ప్రజల ఆశయాలకు ప్రతిరూపం. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే శక్తిగా, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వేదికగా ఈ పార్టీ అవతరించబోతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు న్యాయం జరిగే రాజకీయాలు అవసరం. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మహిళలకు భద్రతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పించడంమా ప్రధాన లక్ష్యాలు. రైతులకు గిట్టుబాటు ధరలు, గిరిజనులకు హక్కుల పరిరక్షణ, పేదలకు సంక్షేమ పథకాలుప్రతి అంశంలో సమగ్ర అభివృద్ధి సాధించడానికి ఈ పార్టీ కట్టుబడి ఉంటుంది.మునిరాబాద్‌లో జరగబోయే ఈ మహాసభ తెలంగాణ రాజకీయాల్లో ఒక మలుపుతిప్పే ఘట్టం. మానుకోట జిల్లా ప్రజలు, ముఖ్యంగా గిరిజన సోదరులు, యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలి. ఇది కేవలం సభ కాదుడ తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే మహా ఉద్యమానికి నాంది" అని పిలుపునిచ్చారు.మహిళ రాష్ట్ర అధ్యక్షులు మారిపెల్లి మాధవి మాట్లాడుతూ మహిళలకు సముచిత గౌరవం, సమాన అవకాశాలు కల్పించే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే ఆసిఫ్ అలీ, ధర్మారపు పవన్ కుమార్, కళ్యాణ్ నాయక్, శంషుద్దీన్, మా పల్లె వేణు, దుర్గాప్రసాద్, జన్ను సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల వాంఛ 42 సంవత్సరాల తర్వాత మడిపల్లికి నూతన విద్యుత్ స్తంభాలు

**● మడిపల్లి సర్పంచ్ ఆంగోత్ వినోద్ లోక్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మడిపల్లి గ్రామ పంచాయతీలో ఇప్పటినుంచి ప్రతి చిన్న గాలి దుమారానికి కరెంట్ పోయే కష్టాల నుంచి విముక్తి.రానున్న రోజుల్లో పూర్తి విద్యుత్శక్తి వెలుగుమయంగా మడిపల్లి,మడిపల్లి గ్రామానికి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నూతన పెద్ద విద్యుత్ స్తంభాలు, నూతన తీగలు, నూతన ట్రాన్స్ఫార్మర్‌పనులను ప్రారంభించిన మడిపల్లి సర్పంచ్ ఆంగోత్ వినోద్ లోక్ నాయక్.పది రోజుల పాటు అన్ని తండాలకు పనులుఎవరెవరికి నూతన కరెంట్ స్తంభాలు కావాలో వెంటనే సర్పంచ్ కి సంప్రదించండి. విద్యుత్ ఉద్యోగులు సమ్మెలో ఉన్నారు.కాబట్టి ఒక తండాలో పనులు జరుగుతుంటే మరో తండాకు కరెంట్ సకాలంలో ఉండట్లేదు. ఈ విషయంలో తక్షణమే కరెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటాం.మీ సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ వీరేందర్, వార్డు సభ్యులు భుక్య హరిసింగ్, వీరమ్మ స్వామి,కిషన్ గ్రామ పెద్ద మనుషులు భూక్యా రఘు, తేజవత్ హాట్టిసింగ్, వీరన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భుక్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లెక్కల వెంకట్ రెడ్డి ప్రథమ వర్ధంతికి హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు లెక్కల వెంకట్ రెడ్డి ప్రథమ వర్ణింతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, చల్లా రగొత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి,డాక్టర్ కొంకాల సాంబయ్య, గంధం సుధాకర్,లెక్కల వాసుదేవ రెడ్డి,గరికపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# "నెల్లికుదురే అసెంబ్లీ కేంద్రం" అఖిలపక్ష ఐక్యతతో చరిత్ర సృష్టించే పోరాటం!

**పార్టీలన్నీ ఒక్కటై నినదించిన న్యాయ హక్కు ఇక వెనుదిరిగేది లేదు**

**కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీతో పాటు పలు సంఘాలు ఒకే వేదికపై**

**పునర్విభజనలో నెల్లికుదురుకు న్యాయం చేయాలన్న అఖిలపక్ష గళం**

**చారిత్రాత్మక ప్రాంతానికి అసెంబ్లీ హక్కు ఇవ్వాలన్న డిమాండ్ ఉధృతి**

**దంతాలపల్లి, నరసింహుల పేటతో కలిపి కొత్త నియోజకవర్గం ప్రతిపాదన**


**సాధించే వరకు ఆగని ఉద్యమానికి నాయకుల శపథం**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 11:** నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో కొత్త అసెంబ్లీ కేంద్రాల ఏర్పాటుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ, చారిత్రాత్మక ప్రాధాన్యం గల నెల్లికుదురును అసెంబ్లీ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన అఖిలపక్ష సమావేశం రాజకీయంగా కీలక మలుపు తిరిగింది. ఈ సమావేశంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు టీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి), బీజేపీ పార్టీ నాయకులు పాల్గొనడం విశేషం. అంతేకాకుండా జాతీయ మాలమహానాడు, ఎంఆర్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి), నాయీబ్రాహ్మణ సంఘం, రజక సంఘం వంటి పలు సామాజిక వర్గాల ప్రతినిధులు కూడా ఒకే వేదికపై చేరారు. పార్టీల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను పక్కనపెట్టి, నెల్లికుదురు అభివృద్ధి కోసం అందరూ ఏకమవడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సమావేశంలో మాట్లాడిన నాయకులు నెల్లికుదురు చరిత్రను గుర్తు చేస్తూ భావోద్వేగంతో ప్రసంగించారు. దాదాపు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రాంతం నిజాం పాలన కాలంలోనే పరిపాలనా కేంద్రంగా వెలుగొందిందని తెలిపారు. గతంలో తాలూకా కేంద్రంగా పనిచేసిన నెల్లికుదురులో పురాతన పోలీస్ స్టేషన్, నిజాం గెస్ట్ హౌస్, తహసీల్ కచ్చేరి వంటి ముఖ్య నిర్మాణాలు ఉండేవని వివరించారు. ఇవన్నీ ఈ ప్రాంత చారిత్రాత్మక వైభవానికి నిదర్శనాలని చెప్పారు.అయితే, ఇంతటి చరిత్ర ఉన్నప్పటికీ నెల్లికుదురు అభివృద్ధి పరంగా వెనుకబడిపోయిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు, విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాల్లో ఈ ప్రాంతం ఇంకా వెనుకబడినదని, అసెంబ్లీ కేంద్రంగా ప్రకటిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పునర్విభజన కమిటీ వెంటనే స్పందించి, దంతాలపల్లి, నరసింహుల పేట మండలాలను కలుపుకొని నెల్లికుదురును అసెంబ్లీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నేతలు స్పష్టంగా డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక ప్రాంత అభివృద్ధి కోసం మాత్రమే కాకుండా, చారిత్రాత్మక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమమని పేర్కొన్నారు."మా డిమాండ్ న్యాయండ మా లక్ష్యం అభివృద్ధి" అంటూ నాయకులు గట్టిగా ప్రకటించారు. అసెంబ్లీ కేంద్రం సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ర్యాలీలు, దీక్షలు, నిరసన కార్యక్రమాలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు, మహిళలు హాజరై తమ మద్దతు తెలిపారు. సభ అంతా ఒకే నినాదంతో మార్మోగింది నెల్లికుదురుకే అసెంబ్లీడ ఇదే మా హక్కు!"ఈ అఖిలపక్ష ఐక్యతతో నెల్లికుదురు డిమాండ్ మరింత బలపడగా, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లౌడియా భాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్యా బాజీ మిట్టు నాయక్.

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బిక్కోజి నాయక్ తండ మూడు పద్మ వీరన్న కుమార్తె నికిత -అనిల్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లావుడ్య వాగ్య నాయక్ తండా గ్రామ సర్పంచ్ భూక్య బాజు మీట్టు నాయక్, ఉపసర్పంచ్ బోడ భీమ నాయక్, వార్డు మెంబర్ బోడ రమ -హథీరాం, సుమన్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# గృహ కలహాల ఘోరం... గడ్డి మందు తాగి ప్రాణాలు కోల్పోయిన ఉప్పలయ్య

**భార్యతో విభేదాలు...**

**వరుస ఘటనల తర్వాత విషాదాంతం**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు భార్య, బంధువులపై**

**ఆరోపణలు లోతైన దర్యాప్తు ప్రారంభం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 11:** కుటుంబ కలహాలు ఎలా ప్రాణాంతకంగా మారతాయో చాటిచెప్పే విషాద ఘటన నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జక్కుల ఉప్పలయ్య (45) గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన గ్రామాన్ని విషాదంలో ముంచెత్తగా, కుటుంబ సంబంధాలపై మరోసారి ఆలోచనలకు దారితీస్తోంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పలయ్యకు అతని భార్య యాకమ్మతో గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. చిన్న చిన్న విభేదాలు క్రమంగా పెద్ద సమస్యలుగా మారి, వారి మధ్య దూరాన్ని పెంచాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన యాకమ్మ తన పుట్టింటి అయిన సీతారామపురానికి వెళ్లిపోవడం కుటుంబంలో ఉద్రిక్తతను మరింత పెంచింది.భార్యను తిరిగి ఇంటికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉప్పలయ్య సీతారామపురానికి వెళ్లగా, అక్కడ మరోసారి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటన అతనిపై తీవ్ర మానసిక ఒత్తిడిని మోపింది. ఇప్పటికే కుటుంబ సమస్యలతో బాధపడుతున్న ఉప్పలయ్య, ఆ పరిస్థితిని తట్టుకోలేక తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయాడని గ్రామస్థులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ఈనెల 10వ తేదీన ఉప్పలయ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఉరివేసుకునే ప్రయత్నం చేయగా, తాడు తెగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఆ సంఘటన అతని మనసులోని కలతను తగ్గించలేకపోయింది. మరుసటి రోజు తెల్లవారుజామున గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.అతన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఉప్పలయ్య శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.ఇక ఈ ఘటనపై మృతుడి తమ్ముడు జక్కుల దర్గయ్య కీలక ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన అన్న మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ, భార్య యాకమ్మ, కుమార్తె హారతి సహా మరో నలుగురు బంధువులు వేధింపులకు పాల్పడటంతోనే ఉప్పలయ్య ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడని ఆరోపించాడు. ఈ ఆరోపణలు కేసును మరింత ప్రాధాన్యత కలిగించేలా చేశాయి.దర్గయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాల నేపథ్యం, సీతారామపురంలో జరిగిన వాగ్వాదం, ఆత్మహత్యాయత్నం, అనంతరం గడ్డి మందు సేవించడం వంటి అంశాలపై లోతుగా విచారణ చేపడుతున్నారు. సంబంధిత వ్యక్తులను విచారించి వాస్తవాలను వెలికితీసేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కుటుంబ సంబంధాలు దెబ్బతింటే ఎంతటి విషాదాలకు దారితీస్తాయో ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది. చిన్న చిన్న విభేదాలను సమయానికి పరిష్కరించకపోతే అవి ప్రాణాంతక పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి, ఒక కుటుంబం లోపల ప్రారంభమైన కలహాలు చివరకు ఒక ప్రాణాన్ని బలితీసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది. పోలీసులు ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకుని, నిజానిజాలను వెలికితీసేందుకు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.



# డా,బి.ఆర్, అంబేద్కర్ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోసామాజిక అసమానతులను తొలగించిన క్రాంతి రేఖ. దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే.జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను సమాజ సంస్కరణల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం విద్యా విస్తరణ మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలుపడం జరిగింది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పని చేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆర్ టి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సలహాదారులు డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు కొంగర సూర్యరావు, మాజీ మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ వార్డు సభ్యులు కందిక ఉమా వెంకటేశ్వర్లు బొల్లెపల్లి శ్రావణ్ కుమార్ ,గారె శ్యాంప్రసాద్. కందిక రాజు కానుకుర్తి శ్రీనివాస్, నెక్కొండ సిఏ కొంకాల సతీష్, మార్త లావణ్య సి ఆర్ పి , అల్లి ఉమాదేవి సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ ఘటిక అజయ్ కుమార్






**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామ వాస్తవ్యులు రాయపురం ఉమా ఉపేందర్ ల కుమారుడు వినయ్ కుమార్-స్వాతి ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు కారింగుల సురేష్ గౌడ్, దేవానబోయిన విరభద్రం,నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్లు శీలం వెంకన్న,జల్లే సుదర్శన్,మాజీ పార్టీ అధ్యక్షులు కూరపాటి నగేష్,వార్డు సభ్యులు పోనాకంటి స్వామి, మాజీ ఉప సర్పంచ్ అటికె సుభద్ర బిరస్వామి, సమ్మెట సత్యనారాయణ,రాకేష్,జంగిలి రాములు, దారపు మల్లేష్, ఉంద్రాతి నాగయ్య, పొరుగు లింగన్న,మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మూడు తండా సర్పంచ్ బోడ బాలు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మూడు తండా గ్రామపంచాయతీ లోని లదయిగడ్డ తండా లోనీ నూతన వధూవరులు మౌనిక వెడ్స్ వెంకటేష్ ను ఆశీర్వదించిన, మూడు తండా సర్పంచ్ బోడ బాలు, ఉప సర్పంచ్ నరేష్, మమత వార్డ్ నెంబర్, మంగమ్మ -రవి, రమాదేవి వీరన్న, మాజీ సర్పంచ్ భద్రమ్మ -లింగం, పార్టీ అధ్యక్షులు బోడ వీరన్న, రాజు, చందులాల్, మూడ్ కిషన్, బోడ వీరన్న, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.సర్పంచ్ ఇచ్చిన హామీలను ప్రతి ఆడబిడ్డకు 5016ˆ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ బోడ బాలు, అందుకుగాను గ్రామపంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి: రామవరం సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్



**తొలి అక్షరం/కొడకండ్ల మండలం ఏప్రిల్ 11:** రామవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్ అధ్యక్షత వహించి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సమాజంలో పేరుకుపోయిన కుల వివక్ష, అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించేందుకు పూలే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. మహిళల విద్యకు నాంది పలికి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త ఆయనని, ప్రతి మనిషికి సమాన అవకాశాలు ఉండాలనే మహోన్నత భావనను సమాజంలో నాటిన సత్యశోధకుడని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నిరూపించిన పూలే మార్గం నేటి తరానికి దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్నూరి శివారెడ్డి, మచ్చ భూపాల్, ఎడెల్లి ఆశయ్య, ఎడెల్లి రేణుక, ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్, మాజీ వార్డ్ మెంబర్ బాల్నే మహేందర్, గిరగాని శ్రీనివాస్, ఎడెల్లి సోమశేఖర్, యాకూబ్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే మార్గం – మనందరి గమ్యం!

## షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

## షాద్‌నగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11:** జ్యోతిరావు పూలే ఆశయాలు, సంఘ సేవ చిరస్మరణీయమని, సమాజాన్ని చైతన్యవంతం చేసిన మహనీయులుగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచారని, పూలే మార్గం – మనందరి గమ్యమని షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. శనివారం షాద్ నగర్ జేఏసీ, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే బాయ్ విగ్రహాల వద్ద జయంతి ఉత్సవాల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వతంత్రం రాకముందు పీడిత బాధిత వర్గాలు ఎన్నో కష్టాలు పడ్డారని, వారందరికీ ఒక మార్గదర్శకుడిగా, అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచి సమాజాన్ని చైతన్యవంతం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కొనియాడారు. ఆయన చూపిన మార్గాలను సూచనలను అవలంబించిన మహనీయులు అంబేద్కర్ గాంధీ వంటి వ్యక్తులు నేడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అక్షరాస్యత పెంచి ఎందరో బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. ముఖ్యంగా మహిళలలో అక్షరాస్యత పెంచడానికి తన భార్య సావిత్రి పూలే బాయ్ తో కలిసి సమాజాన్ని ముందుకు నడిపించారన్నారు. ప్రస్తుత సమాజం స్వార్థపరులతో నిండి పోయిందని, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరు కలిసి పని చేయాలని, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, జేఏసీ వంటి వారు అందరం కలిసి సమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని, అందుకు నిదర్శనం మన జూనియర్ కళాశాల, కొందుర్గు ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిలుస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని వసతులతో కూడిన విద్యాలయాలు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు ఇంతా ఘనంగా చేసిన షాద్ నగర్ జేఏసీ, ప్రజా సంఘాల నేతలకు ప్రత్యేక అభినందనలు అని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వం, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘు, బాలరాజు గౌడ్, జేఏసీ చైర్మన్ జనార్దన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, సిద్ధార్థ, కన్వీనర్ బాలరాజు యాదవ్, ట్రెజరర్ రాము గొర్ల, మాజీ ఏఎంసి చైర్మన్ వీరాంజనేయులు, కౌన్సిలర్లు ప్రవీణ్, దిలీప్, అప్పి, ముబారక్, కృష్ణయ్య, బాలరాజు జంగయ్య, గిరిజన నాయకులు శ్రీను నాయక్, యువ సత్తా లక్ష్మణ్, రామారావు, రమేష్, మందారం నరసింహులు, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్ కుమార్, కాశన్న, క్రాంతి కుమార్, కత్తి చంద్రశేఖర్, బీసీ జనసేన స్రవంతి, జలజ, అనురాధ, రాధా వర్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో 'భారీష్ పూజల' పేరుతో మోసం..

## అంతర్‌జిల్లా ముఠా గుట్టురట్టు

## ఇద్దరు నిందితుల అరెస్ట్.. రూ. 6 లక్షల నగదు, స్కోడా కారు స్వాధీనం

## అమాయకులే లక్ష్యంగా రూ. 9 లక్షల దోపిడీ..

## వివరాలను వెల్లడించిన పోలీసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11:** భారీష్ పూజలు, గుప్తనిధుల పేరిట అమాయకులను నమ్మబలికి డబ్బులు దోచుకుంటున్న అంతర్‌జిల్లా ముఠా ఆటకు పోలీసులు చెక్ పెట్టారు. షాద్‌నగర్ పరిసరాల్లో అమాయకుల్ని మోసగిస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ. 6 లక్షల నగదు, ఒక స్కోడా కారు, రెండు ఖరీదైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం...ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్లకు చెందిన మక్బూల్ బాషా అనే మెకానిక్‌కు కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. భారీష్ పూజలతో 10 లక్షలు 30 లక్షలవుతాయి అంటూ ఆశ చూపిన నిందితులు, అతడిని షాద్‌నగర్‌కి రావాలని పిలిచారు. వారి మాటలు నమ్మిన బాషా, ఈ నెల 2వ తేదీన తన స్నేహితులతో కలిసి రూ. 9 లక్షల నగదుతో షాద్‌నగర్ చేరుకున్నారు.**విల్లాలో బంధించి దోపిడీ** నిందితులు బాషాను పట్టణంలోని సి.ఎస్.కె. విల్లాస్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల పేరుతో నమ్మించి, అతడి వద్ద ఉన్న నగదును చూశారు. ఇదే సమయంలో ముఖాలకు మాస్కులు ధరించిన మరో నలుగురు వ్యక్తులు వచ్చి, బాధితులను బెదిరించి, నగదు బ్యాగును లాక్కొన్నారు. బాధితులను విల్లాలో బంధించి నిందితులు పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్ కె. సుధీర్ బాబు, డీసీపీ సి.హెచ్. శిరీష, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది. రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి సీతారాం నేతృత్వంలోని క్రైమ్ టీమ్ సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించింది.**ఇద్దరు అరెస్ట్ ... పరారీలో మరికొందరు** శనివారం నిందితులైన కనకవల్లి బ్రహ్మయ్య అలియాస్ అన్నారెడ్డి (మల్కాజిగిరి), తోడపునూరి మహేష్ అలియాస్ మధుసూదన్ రెడ్డి (కామారెడ్డి)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 6 లక్షల నగదు, ఒక స్కోడా కారు, రెండు ఖరీదైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న రవి గ్యాంగ్ సభ్యుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.కేసును చాకచక్యంగా ఛేదించిన క్రైమ్ డీఎస్సై శివారెడ్డి, ఎస్సై శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్, బాల్‌రాజ్, పీసీలు మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. వారికి రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# వలిగొండలో ఘనంగా పూలే జయంతి నిర్వాహక వేడుకలు



**తొలి అక్షరం/వలిగొండ ఏప్రిల్ 11:** సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు తన జీవితాంతం కృషిచేసిన గొప్ప సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పలువురు అన్నారు శనివారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని బిసి,సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మా పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే తన చిన్నతనంలో కుల వివక్షతను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశారని అన్నారు ముఖ్యంగా స్త్రీల విద్య కోసం వారిపై జరుగుతున్న లింగ వివక్షత పై, బాల్య వివాహాలపై పోరాడుతూ తన భార్య అయిన సావిత్రిబాయి పూలే ను మొదటి మహిళా టీచర్ గా మార్చి 1848 సంవత్సరంలో మొదటి పాఠశాలను ఏర్పాటుచేసి స్త్రీల విద్య కోసం కృషి చేసిన మహనీయుడని అన్నారు ముఖ్యంగా సత్యశోధ సమాజ్ ను ఏర్పాటుచేసి బ్రాహ్మణీయ భావాజాలానికి వ్యతిరేకంగా మత మౌఢ్యాన్ని నిర్మూలించేందుకు ఈ సంస్థ ద్వారా కృషి చేశాడని ఆయన అన్నారు ఆయన స్ఫూర్తితో నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న హింస,దాడులు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు బత్తిని సహదేవ్,కంకల కిష్టయ్య , మస్కు నరసింహ,చిలుగురి సత్తిరెడ్డి, కొండపర్తి బాలా చారి,ఎలగందుల అంజయ్య,కాసుల వెంకన్న,కూర శ్రీనివాస్,పల్లెర్ల సుధాకర్,దుబ్బ లింగం, నానాచర్ల రమేష్,రాపోలు పవన్ కుమార్,ఎల్లంకి మహేష్, లింగరాజుపల్లి,గోల్నేపల్లి,పొద్దుటూరు సర్పంచులు, బొడిగె లింగస్వామి,మధు,దుబ్బ దానయ్య,కొండూరు సత్తయ్య, మారగోని శ్రీనివాస్,రాగిరి మల్లేశం,మల్లం వెంకటేశం,ఎదురుగట్ల యాదగిరి,సలిగంజి బిక్షపతి,పోలేపాక సత్యనారాయణ,కలిమిర నరేష్,తదితరులు పాల్గొన్నారు..

# పాలకుర్తి నియోజకవర్గ మహిళలకు శుభవార్త



తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 11:పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ప్రత్యేక చొరవతో నియోజకవర్గ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, మహిళలకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకూడదనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక బస్సు ప్రతిరోజూ ఉదయం 8:45 నిమిషాలకు తోరూరు నుండి బయలుదేరి.. నాంచారి మదూర్, ఔతాపురం, రేగుల, వావిలాల, మల్లంపల్లి, దర్దేపల్లి మీదుగా పాలకుర్తి వరకు వెళ్లనుంది. ముఖ్యంగా రేగుల గ్రామ మహిళలు పాలకుర్తి వెళ్లడానికి ఈ సమయం ఎంతో అనుకూలంగా ఉంటుందని గ్రామ స్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ అవసరాలను గుర్తించి, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రెడ్డి కి రేగుల గ్రామ మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రేగుల గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర బోయిన శివకుమార్ కోరారు.

# పూలే ఆశయాల సాధనకు ఐక్యంగా ముందుకు సాగుదాం

- వెల్‌జర్ల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ ఆర్ బాబు నాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11: వెల్ జర్ల అంబేద్కర్ అధ్యక్షుడు తుప్పరి జంగయ్య ఆధ్వర్యంలో వెల్‌జర్ల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించి... ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివారాలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిరావు పూలే ఒక మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్తగా సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను సాకారం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ... సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పూలే విగ్రహ ప్రతిష్ఠాపనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామంలోని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు అవసరమైన స్థలం సేకరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. మహనీయుల ఆలోచనలు విస్తృత పరచాలని ఆయన ఆశయ సాధనకు అందని భాగస్వామ్యం చేయాలనే సంకల్పం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం బీఎస్పీ నేతలు తుప్పరి కుమార్, హానిమి ముకుందం, మంగలి నరేష్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యాదయ్య, పెద్దలు, యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# విద్య, సమానత్వం, సామాజిక న్యాయం... పూలే సిద్ధాంతాలే మార్గదర్శకం

**బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు**



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11: బీసీ సేన ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సదర్ శ్రీను కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సామాజిక సంస్కరణలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సదర్ శ్రీనివాస్, పూలే ఆలోచనలు నేటికీ సమాజానికి దిక్సూచిలా నిలుస్తున్నాయని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని, ఆ విలువలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కె. సరస్వతి, ఉపాధ్యక్షురాలు కె. పద్మ, 3వ వార్డు అధ్యక్షురాలు బాలమణి, 17వ వార్డు అధ్యక్షురాలు యాదమ్మతో పాటు యాదయ్య, వరుణ్, రాజేష్, చెన్నయ్య, మారుతి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి

- సమానత్వానికి శాశ్వత స్ఫూర్తి



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11: భారతదేశంలో సామాజిక మార్పు దిశగా మహోన్నత పోరాటానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అణచివేతలపై గళమెత్తి, సమాన హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా పూలే చిరస్మరణీయులు. పూలే విద్యనే సమాజ అభివృద్ధికి మూలమని నమ్మి, వెనుకబడిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు విప్లవాత్మక చర్యలు చేపట్టారు. 1848లో పుణేలో తన సహచరి సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజంలో కొత్త దారిని చూపించారు. అంతేకాకుండా, కుల వివక్షను నిర్మూలించేందుకు "సత్యశోధక సమాజ్"ను స్థాపించి, సమానత్వం, న్యాయం కోసం పోరాడారు. రైతుల సమస్యలు, దళితుల హక్కులు వంటి అనేక అంశాలపై తన ఆలోచనలు, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత, మానవ విలువలు వంటి అంశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. యువత పూలే ఆశయాలను అనుసరించి ముందుకు సాగితే సమాజం మరింత సమానత్వంతో అభివృద్ధి చెందుతుంది. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడదాం

# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



తొలి అక్షరం /నర్సింహులపేట ఏప్రిల్ 11:మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి మండలంలోని వంతడుపుల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామ సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ మాట్లాడుతూసమాజంలో సమానత్వం,విద్య, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివిఆయన ఆశయాలను మన జీవితాల్లో ఆచరిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేద్దాంవిద్య లేకపోతే స్వేచ్ఛ లేదు“ అనే ఆయన సందేశం మనకు ఎప్పటికీ మార్గదర్శకం.గ్రామ సర్పంచ్ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకుబు. వీణ సర్వర్. బానోత్ బద్రు, గ్రామ వార్డ్ మెంబర్లు రాంబాబు, యాకూబ్ ,మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లింగ్యా నాయ క్, గ్రామ సిబ్బంది, మరియు కొమినేని సాయి, డోర్నకల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ముండ్ల ఉపేందర్ యాదవ్,నౌశ్య ,వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# పల్లె ప్రజల ఆరోగ్యానికి కొత్త వెలుగు... వంతడపలలో పల్లె దవాఖానకు శంకుస్థాపన ఘనంగా!

- గ్రామాభివృద్ధి ప్రజల ఆరోగ్యం మా లక్ష్యం



తొలిఅక్షరం/ నర్సింహులపేట ఏప్రిల్ 11:నర్సింహులపేట మండల కేంద్రంలోని వంతడపల గ్రామంలో పల్లె ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు మరో కీలక అడుగు పడింది. గ్రామంలో నిర్మించబోయే పల్లె దవాఖానకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మరిపెడ మండల మున్సిపాలిటీ చైర్మన్ శ్రీపాలరెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని, పల్లె దవాఖాన ద్వారా గ్రామ ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు గ్రామీణ ఆరోగ్య రంగానికి బలాన్ని చేకూరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కమటం వెంకన్న, పోలోజు రామాచారి, ఉపేందర్, వెలందర్, లింగన్న, రవి, రంజిత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పల్లె దవాఖాన నిర్మాణంతో వంతడపల గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడింది.

# కాలువ కష్టాలు గట్టెక్కినట్లే..

**లింగారెడ్డి గూడాలో రూ. 10 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు..**

**ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్**



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11: కాలువ నిర్మాణం లేక ఎదురవుతున్న ఇబ్బందులకు చేపడుతూ ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలోని పదవ వార్డులో అండర్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. పది లక్షల వ్యయంతో ఈ కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కాలువ నిర్మాణం పూర్తయితే గ్రామంలో దుర్గంధ సమస్య పరిష్కారం అవుతుందని వారు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు వట్టెల మల్లేష్ యాదవ్, దీపిక, వీరేష్ గౌడ్, ఎర్రోళ్ల మమత, అరుణ్ కుమార్, శశాంక్ గౌడ్, మాధవి, గణేష్, బాలమణి, కందూరి అంజయ్య గౌడ్, పంతులు లక్ష్మయ్య, అప్పన్న గారి భాస్కర్ రెడ్డి, గోదా రమేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, పకీర్ భాష, రంగంపల్లి నారాయణ గౌడ్, లక్ష్మయ్య యాదవ్, యాదయ్య, జంగయ్య, రామకృష్ణ, శేఖర్ గౌడ్, ధనుంజయ, ఖాజా పాషా, శ్రీకాంత్ గౌడ్, హరికృష్ణ యాదవ్, రవి, గంటల శంకరయ్య, షాబాద్ శంకరయ్య, అశోక్, శ్రీను, కార్తీక్, అంజయ్య, నారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంటెస్టెడ్ సర్పంచ్ కుమారుని జన్మదిన వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేతలు...

**కుమారున్ని ఆశీర్వదించిన మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్**




తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 11: నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం శివారు నూతన గ్రామపంచాయతి గ్యామ తండా కాంటెస్ట్ సర్పంచ్ భూక్య అనూష రామకోటి కుమారుని మొదటి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు హాజరై ఆశీర్వదించారు. మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్, పడమటి గూడెం సర్పంచ్ ఉప్పలయ్య లోక్యతండ సర్పంచ్ రాజేందర్ నాయక్ వివిధ గ్రామాల వార్డు సభ్యులు యాకయ్య యాకన్న కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మై పాషా కాంగ్రెస్ నేతలు ప్రతాప్ రెడ్డి హరీష్ కృష్ణమూర్తి ప్రభాకర్ యాకన్న వెంకటయ్య రామ్ రెడ్డి కొమురయ్య తేజ నాయక్ కీమా నాయక్ శీను నాయక్ తదితరులు హాజరయ్యారు..

# బీసీ జనసేన అధ్యర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పాల్గొన్న బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప**



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 11: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అధ్యర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనసేన సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ జనసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రవంతి రాజ్, నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ, నియోజకవర్గం అధ్యక్షులు గడ్డమిది రమేష్, రాములు, వెంకటయ్య టీచర్, షాద్ నగర్ పట్టణ అధ్యక్షురాలు బేబితదితరులు పాల్గొన్నారు.